మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి సంపుటి : 14 సంచిక :28 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 03-07-2025 పేజీలు :8 వెల : 3 రూ



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


# విద్య వైద్యానికే అధిక ప్రాధాన్యం



హైదరాబాద్, జులై 2: నగరంలోని బంజారాహిల్స్‌లో ఏఐజీ ఆస్పత్రిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు (బుధవారం) ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. నగర ప్రజలకు రెండో అతిపెద్ద హాస్పిటల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినందుకు డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని అభినందించారు. హైదరాబాద్, తెలంగాణకు నాగేశ్వర్ రెడ్డి గొప్ప పేరు తీసుకొచ్చారని.. ఆయన సేవలను గుర్తించి కేంద్రప్రభుత్వం పద్మవిభూషణ్ ఇచ్చిందని తెలిపారు. నాగేశ్వర్ రెడ్డి భారతరత్నకు అర్హులన్నారు. ఆయనకు భారతరత్న వచ్చేలా తెలంగాణ నుంచి తన వంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు. 66 దేశాల నుంచి పేషంట్స్ ఏఐజీ ఆసుపత్రిలో చికిత్సకు వస్తున్నారని ఇది గర్వకారణమన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందిస్తున్నామని.. అందులో హెల్త్ టూరిజం ఒక చాప్టర్‌గా ఉంటుందని సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను హెల్త్ టూరిజం హబ్‌గా మార్చేందుకు ప్రయత్నిస్తున్నామని.. అందులో భాగంగానే డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని క్యాన్సర్ కేర్ సలహాదారుడిగా నియమించామన్నారు. తెలంగాణ రాష్ట్రం చేపట్టే ప్రణాళికలో డాక్టర్ నాగేశ్వర్ రెడ్డిని కూడా భాగస్వాములు కావాల్సిందిగా ముఖ్యమంత్రి కోరారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం అందిస్తోందన్నారు. సమస్య రాకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సిన అవసరం ఉందని.. ఇందుకు సరైన విధానంతో ముందుకు వెళుతున్నామని వెల్లడించారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలకు హెల్త్ ప్రొఫైల్ కార్డును క్రియేట్ చేయాలని భావిస్తున్నామన్నారు. ఒక యూనిక్ ఐడీతో ఈ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఉంటాయని తెలిపారు. ఒకప్పుడు ఉన్న ఫ్యామిలీ డాక్టర్ వ్యవస్థపోయి ఇప్పుడు స్పెషలిస్ట్ డాక్టర్స్ రోజులు వచ్చాయన్నారు. హెల్త్ ప్రొఫైల్ క్రియేట్ చేయడం ద్వారా దీన్ని బ్రేక్ చేయొచ్చని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలుగుతున్నామని చెప్పడానికే మిస్ వరల్డ్ పార్టిసిపెంట్స్‌కు ఏఐజీ హాస్పిటల్ విజిట్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ప్రభుత్వ ఆసుపత్రులు నిర్మాణంలో ఉన్నాయన్నారు. గోశామహల్‌లో నూతన ఉస్మానియా ఆసుపత్రిని నిర్మించబోతున్నామని.. పనులు కూడా ప్రారంభమయ్యాయని అన్నారు. నిర్మాణంలో ఉన్న వివిధ ఆసుపత్రులు పూర్తైతే మొత్తం 7 వేల పడకలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. కార్పొరేట్ ఆసుపత్రులతో పోటీపడి ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం అందిస్తామని స్పష్టంచేశారు. వైద్య రంగం అభివృద్ధికి రూ.11500 కోట్లు కేటాయించామని.. రూ.21500 కోట్లు విద్యా రంగం అభివృద్ధికి కేటాయించామని తెలిపారు. పేదలకు ఉచిత వైద్యం, నాణ్యమైన విద్య అందించాలనే ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాని పేర్కొన్నారు. వైద్యులు ఏడాదిలో ఒక నెల రోజులు సామాజిక బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందించాలన్నారు. సాంకేతిక రంగంలో ప్రపంచంలో హైదరాబాద్ కూడా ఒక వేదికగా మారిందని అన్నారు. మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి హైదరాబాద్‌కు డైరెక్ట్ కనెక్టివిటీ పెంచేలా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నామని.. కనెక్టివిటీ పెరిగితే హైదరాబాద్ మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.




బల్గేరియా దేశానికి చెందిన ప్రపంచ ప్రసిద్ధ కాలజ్ఞాని బాబా వాంగజ్యోతీష్యం గురించి తెలిసిందే. ఆమె ఊహించిన ఎన్నో భయంకర ఉత్పాతాలు నిజంగానే జరిగాయి. జపనీస్ బాబా వాంగగా ప్రసిద్ధి చెందిన రియో టాట్సుకి కూడా భవిష్యత్తును సరిగ్గానే ఊహించగలదని చాలా మంది నమ్ముతారు. ఆమె 2025 జులై నెల గురించి చెప్పిన ఓ వార్తతో జపాన్ పర్యాటక రంగం కుదేలైంది. ఆ అంచనా నిజం కాదని జపాన్ అధికారులు చెబుతున్నప్పటికీ చాలా మంది మాత్రం టాట్సుకీ మాటలనే నమ్ముతున్నారు. రియో టాట్సుకి రచించిన 'ది ఫ్యూచర్ ఐ సా' అనే పుస్తకమే జపాన్ పర్యాటకానికి ఇబ్బందులు తెచ్చిపెట్టింది. 2025, జులై 5వ తేదీన జపాన్‌లో ఓ భారీ సునామీ వస్తుందని, దాంతో జపాన్ నగరాలు మునిగిపోతాయని ఆమె పేర్కొన్నారు. నీటి అడుగున సంభవించే పేలుడు, అగ్నిపర్వత విస్ఫోటనం దీనికి కారణం కావచ్చని ఆమె ఊహించారు.



## వరాలు కురిపించిన సీఎం చంద్రబాబు!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు తన నియోజకవర్గం కుప్పంలో పలు అభివృద్ధి, సంక్షేమ పనులను ప్రారంభించారు. ఇంటింటికి టీడీపీ అనే కార్యక్రమంలో భాగంగా సీఎం కుప్పం నియోజకవర్గంలో పర్యటించారు. స్వర్ణ కుప్పం ప్రాజెక్టులో భాగంగా మొత్తం రూ.1292.74 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ, ప్రత్యేక పథకాలను ప్రారంభించారు. వీటిలో ఇప్పటికే రూ.125.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి. ఈ కార్యక్రమం సందర్భంగా శాంతిపురం మండలం తుంశిలోని ఏపీ మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు.

2 లో

## రేవంత్‌రెడ్డి.. తెలంగాణకు మరణశాసనం రాశాడు.. హరీష్‌రావు ఫైర్



2 లో

## రిజర్వేషన్లు అమలు తర్వాతే ఎన్నికలు

ఖమ్మం, జులై 02: 40 శాతం బీసీ రిజర్వేషన్లు ఆమోదం పొందిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



2 లో



## సంచలన విషయాలు వెల్లడించిన ఈడీ

న్యూఢిల్లీ, జులై 02: నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సోనియా, రాహుల్ గాంధీలకు సంబంధమున్న అసోసియేటెడ్ జనరల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు పలువురు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలు నకిలీ లావాదేవీలు జరిపారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరోపించింది. బుధవారం న్యూఢిల్లీ కోర్టులో ఈడీ తరఫు న్యాయవాది అదనపు సోలిసిటర్ జనరల్ వి. రాజు తన వాదనలు వినిపించారు. చాలా ఏళ్లుగా వీరు మోసపూరితంగా ఇలా అద్దె చెల్లించారన్నారు. అందుకు సంబంధించిన రశీదులను వీరు తయారు చేశారని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతల సూచనల మేరకే ఈ నగదును వీరు ఇలా ఏజేఎల్‌కు బదిలీ చేశారని కోర్టుకు విన్నవించారు.

2 లో

## కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ..



హైదరాబాద్, జులై 2: రాష్ట్రానికి సరిపడేంత యూరియాను కేటాయించాలని కోరుతూ కేంద్రానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. యూరియా కొరతను అధిగమించేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని కేంద్ర కెమికల్? అండ్? ఫర్టిలైజర్స్? మంత్రి జగత్? ప్రకాశ్? నడ్డాకు, కేంద్ర మంత్రులు కిషన్? రెడ్డి, బండి సంజయ్‌కు మంత్రి లేఖలు రాశారు. ఖరీఫ్? సీజన్? ప్రారంభమైనందున రాష్ట్రంలో యూరియా అవసరం అంతకంతకు పెరిగిపోయిందని తెలిపారు. ఏప్రిల్?, మే, జూన్? నెలలకు సంబంధించి రాష్ట్రానికి 5 లక్షల మెట్రిక్? టన్నుల కోటాను కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిందని.. అందులో ఇప్పటి వరకు 3.06 లక్షల టన్నుల యూరియా రాష్ట్రానికి సరఫరా అయిందని చెప్పారు. అరకొర సరఫరా కారణంగా రాష్ట్రంలో

2 లో

## సిగాచి యాజమాన్యం ప్రకటన

హైదరాబాద్, జులై 2: సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి కంపెనీలో జరిగిన ఘోర ప్రమాదంలో పెద్ద సంఖ్యలో కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం జరిగిన మూడు రోజుల తర్వాత ఎట్టకేలకు కంపెనీ స్పందిస్తూ కీలక ప్రకటన చేసింది. సిగాచి ప్రమాదంపై స్టాక్ మార్కెట్లకు కంపెనీ సెక్రటరీ వివేక్ లేఖ రాశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం అందజేస్తామన్నారు. పరిహారంతో పాటు అన్నిరకాల బీమా క్లెయిమ్స్‌ను చెల్లిస్తామని ప్రకటించారు. గాయపడిన వారికి పూర్తి వైద్య సాయం అందిస్తామని, కుటుంబపోషణను తామే చూసుకుంటామని సిగాచి సెక్రటరీ తెలిపారు. ప్రమాదంలో 40 మంది మృతి చెందారని, మరో 33 మందికి గాయాలు అయినట్లు చెప్పారు. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వ నివేదిక కోసం ఎదురుచూస్తున్నామన్నారు. ప్రమాదం నేపథ్యంలో మూడు నెలల వరకు ప్లాంట్ పనులు నిలిపివేస్తామని సిగాచి యాజమాన్యం ప్రకటించింది.

# వరాలు కురిపించిన సీఎం చంద్రబాబు!

ఆయన మాట్లాడుతూ.. "విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని వికాసం వైపుగా నడుపుతున్నాం. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా మీ ముందుకు వచ్చా. దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా కుప్పాన్ని తయారు చేస్తాం.రూ. 3890 కోట్ల వ్యయం చేసి హంద్రీనీవా పనులు పూర్తి చేస్తున్నాం. కుప్పంలో చివరి ఆయకట్టు వరకూ నీళ్లు తీసుకొస్తాం. ఈ ఏడాదిలోనే కుప్పం నియోజకవర్గానికి హంద్రీనీవా నీళ్లు పారిస్తాం." అని అన్నారు. అలాగే గత వైసీపీ పాలనపై విమర్శలు చేస్తూ.. "అభివృద్ధి చేసే వారికి మాత్రమే సంక్షేమం గురించి మాట్లాడే హక్కు ఉంటుంది. అప్పు చేసి సంక్షేమం చేస్తామనటం ఏం పరిపాలన..? అప్పు తెచ్చి అభివృద్ధి చేసి వచ్చిన ఆదాయాన్ని సంక్షేమానికి ఖర్చు చేయటమే నిజమైన ఆర్థిక వ్యవస్థ. గతేడాదిగా రాష్ట్రంలో ఈ విధానాన్నే అవలంబిస్తున్నాం." అని అన్నారు. రాష్ట్రంలో గుంతలు లేని రహదారులే లక్ష్యంగా పని చేశామని, గతంలో మహిళలు కట్టెల పొయ్యిపై వంట చేయకూడదని దీపం పథకం అమలు చేశామని, నాడు దీపంతో గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం.. నేడు దీపం 2.0తో ఉచిత సిలెండర్లు ఇస్తున్నామని సీఎం వెల్లడించారు.

అభివృద్ధి పనులు ప్రారంభం..

ఈ కార్యక్రమం సందర్భంగా సీఎం చంద్రబాబు రూ.47 కోట్లతో 30 కిలోమీటర్ల మేర పూర్తైన హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులు ప్రారంభించారు. 1000 మంది మహిళా లబ్దిదారులకు కొత్తగా గ్యాస్ కనెక్షన్లు, 3041 మంది లబ్దిదారులకు కొత్తగా పెన్షన్లు అందజేశారు. 7,488 ఎస్సీ ఎస్టీ గృహాలకు రూ.21.80 కోట్ల వ్యయంతో పీఎం సూర్యఘర్ యోజన కింద సోలార్ రూఫ్ టాప్ ప్యానళ్లు ఏర్పాటు పనులు ప్రారంభించారు. వచ్చే ఏడాది జనవరి నాటికల్లా సోలార్ ప్యానళ్లు ఏర్పాటు పూర్తి చేసేలా కార్యాచరణ ఉండాలని సంబంధింత అధికారులను ఆదేశించారు. కుప్పం నియోజకవర్గంలో చెత్త సేకరణకు 130 ఎలక్ట్రిక్ ఆటోలను ప్రారంభించారు. పేటీఎం సంస్థ సీఎస్ఆర్ నిధులతో అడ్వాన్స్డ్ లైఫ్ సపోర్టు అంబులెన్సులు, 400 అంగన్‌వాడీ కేంద్రాల్లో కేర్ అండ్ గ్రో కార్యక్రమాన్ని ప్రారంభించారు. పీఎం కుసుమ్ పథకం కింద రూ.564 కోట్లతో వ్యవసాయ ఫీడర్లకు సౌర విద్యుత్ అందేలా కార్యాచరణ రూపొందించారు.

దీని ద్వారా 32,106 వ్యవసాయ పంపుసెట్లకు సౌర విద్యుత్ అందనుంది. కుప్పంలో టూరిజం అభివృద్ధికి తోడ్పడనున్న లీ కంఫర్ట్ 3 స్టార్ రిసార్టును సీఎం ప్రారంభించారు. 1387 మంది దివ్యాంగులకు ఉపకరణాలు అందించారు. 400 మంది డ్వాక్రా మహిళలకు ఇ-సైకిళ్లు సీఎం చేతుల మీదుగా పంపిణీ చేశారు. కాగా కుప్పం నియోజకవర్గంలో ఇప్పటికే రూ. 42.5 కోట్ల వ్యయంతో 46 కిలోమీటర్ల మేర సీసీ రహదారులు, 65 కిలోమీటర్ల బీటీ రోడ్లు పూర్తి అయ్యాయి. తాగునీటి సరఫరా నిమిత్తం రూ.8.97 కోట్లతో పనులు పూర్తి చేశారు. గోకులం షెడ్లు రూ.7.63, వీధిదీపాలు రూ.3.7 కోట్లు, రూ.1.64 కోట్లతో పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి అయింది. కార్యక్రమంలో ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి.. తెలంగాణకు మరణశాసనం రాశాడు.. హరీష్‌రావు ఫైర్

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు తాము రెడీ.. సీఎం రేవంత్‌రెడ్డి సిద్ధమా అని సవాల్ విసిరారు. బనకచర్లపై అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీస్తామని అన్నారు. ఇవాళ (బుధవారం) తెలంగాణభవన్‌లో హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీలో బనకచర్లపై చర్చ జరుగుతున్నప్పుడు తమ మైక్ కట్ చేయకూడదని కోరారు. రేవంత్‌రెడ్డి తెలంగాణ ఉద్యమ ద్రోహి.. సీఎం హోదాలోనూ రేవంత్‌రెడ్డి తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణలు చేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. రేవంత్‌రెడ్డి తెలంగాణకు పట్టిన అబద్దాల వైరస్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. బయట వారికి సద్దులు కడుతూ.. ఇంటి మనిషి కేసీఆర్‌పై నిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ .. హైదరాబాద్‌లో కాకుండా అమరావతి నుంచి ఇచ్చినట్లుందని విమర్శించారు. ఉత్తమ్ పీపీటీ.. ఏపీ సీఎం చంద్రబాబు తయారు చేశాడా అనే అనుమానం కలుగుతోందని అన్నారు. చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్న విషయాన్ని పీపీటీలో ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. అహంకారంతో మాట్లాడితే.. రేవంత్‌ను ప్రజలు పాతాళానికి తొక్కుతారని హెచ్చరించారు. తెలుగుదేశం, చంద్రబాబుతో ఉన్న అనుబంధాన్ని రేవంత్‌రెడ్డి ఇంకా మర్చిపోలేకపోతున్నారని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు.

# అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

**భద్రకాళి చెరువు పూడిక తీత పనుల్లో అవినీతిపై చర్యలు చేపట్టాలి .**

**శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



**హనుమకొండ జూలై 2 (నమస్తే హైదరాబాద్ ):** హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరిష్ బుధవారం సాయంత్రం వారి కార్యాలయంలో కలిశారు. అనంతరం శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి మీడియా తో మాట్లాడుతూ హనుమకొండ పట్టణంలోని జితేందర్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో ఏళ్లుగా గుడిసెల్లోని నివసిస్తున్న వారికి తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కట్టిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీని కచ్చితంగా అర్హులకే ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు ఏండ్లుగా జితేందర్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతంలో నివసిస్తున్న వారిని ఖాళీ చేయించి అక్కడ డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు చేపట్టిన నేపథ్యంలో వారికే తప్పకుండా డబుల్ బెడ్ రూమ్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు ఇండ్ల నిర్మాణం పంపిణీ తాత్సారం జరిగినా ప్రభుత్వం మారినా లబ్ధిదారులకు అన్యాయం చేయవద్దని సూచించినట్లు తెలిపారు.ఆయా ప్రాంతాల్లో నివసిస్తున్న అర్హుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో వారందరికీ సైతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని, తదనంతరం నాలాల వైండింగ్లో ఇల్లు కోల్పోయిన వారికి సైతం డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని సూచించారు. జితేందర్ సింగ్ నగర్, అంబేద్కర్ నగర్ వాసులకు 100% స్థానికలు కావున... వారి అందరికి డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించాలని అన్నారు ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించవద్దని కోరినట్లు తెలిపారు అర్హులకు ఇంకా ఇల్లు ఇవ్వాల్సిన పరిస్థితి వస్తే ప్రభుత్వ స్థలాల్లో నిర్మించి ఇవ్వాలని సూచించారు.భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో అవినీతి జరిగిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు కాంట్రాక్ట్ పనుల కేటాయింపుల్లో సైతం నిబంధనలో ఉల్లంఘన జరిగిందని వివరించినట్లు తెలిపారు భద్రకాళి చెరువు పూడికతీత కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకారులను ఆదుకోవాలని కోరినట్లు వివరించారు.కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు జానకిరాములు, ముర్తజా, వినీల్ రావు, శ్రీధర్, విద్యార్థి నాయకులు రాకేష్ యాదవ్, వీరస్వామి, శ్రీకాంత్ చారి పాల్గొన్నారు.



## రక్తదాన అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**నమస్తే హైదరాబాద్ :** మంగళవారం కూకట్ పల్లిలో గీతాంజలి స్కూల్ వారి ఆధ్వర్యంలో చిన్నారులచే నిర్వహించిన రక్తదాన అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మరియు జూపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల నిండు ప్రాణాలును కాపాడటమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచిది అని ప్రతి ఒక్కరు కూడా రక్తదానంపై అవగాహన పెంచుకోవాలని అలాగే చిన్ననాటి నుంచి విద్యార్థులకు రక్తదానంపై అవగాహన పెంచుతున్న గీతాంజలి స్కూల్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభినందించారు.

# సంచలన విషయాలు వెల్లడించిన ఈడీ

ఇదే తరహాలో.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల సూచనల మేరకు అడ్వర్టైజ్‌మెంట్ నిధులు సైతం దారి మళ్లించారని వివరించారు. ఇటువంటి మోసపూరిత మార్గాల ద్వారా వచ్చిన ఆదాయం నేరమని ఈడీ తరపు న్యాయవాది ఈ సందర్భంగా కోర్టుకు స్పష్టం చేశారు.ఇక ఈ కేసులో దాతలను సైతం ఈడీ ఇప్పటికే ప్రశ్నించిందని గుర్తు చేశారు. అలాగే సీనియర్ నేతలను సైతం విచారించిందని చెప్పారు. అలాగే షేర్ల బదిలీపై ప్రశ్నించాల్సి ఉందన్నారు. సుమన్ దుబే షేర్లను సోనియా గాంధీకి, ఆస్కార్ ఫెర్నాండేజ్ షేర్లను రాహుల్ గాంధీకి బదిలీ చేశారన్నారు. కానీ ఆ తర్వాత ఈ షేర్లను ఆస్కార్ ఫెర్నాండెజ్‌కు తిరిగి బదిలీ చేశారని సోదాహరణగా కోర్టుకు ఆయన వివరించారు. ఇవన్నీ నకిలీ లావాదేవీలని న్యాయవాది వి రాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అయితే 2015 వరకు ఇద్దరు వ్యక్తులు మాత్రమే ఈ సంస్థ ద్వారా లబ్ధి పొందారని.. వారిద్దరు సోనియా, రాహుల్ గాంధీలు మాత్రమేనని కోర్టుకు న్యాయవాది వి. రాజు తెలిపారు.స్వాతంత్ర్యానికి పూర్వం కాంగ్రెస్ పార్టీ.. తన భావాలను ప్రతిబింబించే విధంగా ఒక పత్రికను ప్రారంభించాలని భావించింది. ఈ ఉద్దేశ్యంతో 1938లో ది నేషనల్ హెరాల్డ్ పత్రికను జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభించారు. దీనికి అసోసియేటెడ్ జనరల్స్ లిమిటెడ్ ప్రచురణకర్తగా వ్యవహరించింది. దీంతో స్వాతంత్ర్యానికి పూర్వం ఈ పత్రిక కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకమైందిగా మారింది. ఈ పత్రిక ఆంగ్లంలోనే కాకుండా.. హిందీ, ఉర్దు భాషల్లో సైతం వెలువడేది.అయితే 2008లో రూ. 90 కోట్ల మేర అప్పుల కారణంగా.. ఈ పత్రిక మూతపడింది. అంతేకాకుండా.. ఈ పత్రిక ఆస్తులపై వివాదాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో 2012లో బీజేపీ నాయకుడు సుబ్రహ్మణ్యన్ స్వామి.. ట్రయల్ కోర్టులో ఈ పత్రికపై ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు ఇతరులు యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ద్వారా అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (%ూజీూ%)ను స్వాధీనం చేసుకున్నారని.. తద్వారా దీని నుంచి రూ. 2,000 కోట్ల విలువైన ఆస్తులను అక్రమంగా వారు పొందారని ఆరోపించారు. ఆ క్రమంలో సోనియా, రాహుల్, శ్యామ్ పిట్రోడా, సుమన్ దూబే తదితరులపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అంతేకాదు.. యంగ్ ఇండియన్ సంస్థ ద్వారా అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని ఈ ఛార్జ్‌షీట్‌లో ఈడీ స్పష్టం చేసిన విషయం విదితమే.

# రిజర్వేషన్లు అమలు తర్వాతే ఎన్నికలు

డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు జులై 17వ తేదీన రైలు రోకో కార్యక్రమానికి పిలుపు నిచ్చామని తెలిపారు. ఈ రైలు రోకోలో అత్యధిక సంఖ్యలో పాల్గొని.. బీసీ రిజర్వేషన్లు ఉద్యమానికి మద్దతు తెలపాలంటూ ఖమ్మం జిల్లా ప్రజలకు ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొనాలన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కేంద్రాన్ని ఒప్పించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన రామచందర్‌రావుదే బాధ్యత అని కవిత స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా అంటేనే ఉద్యమాల ఖిల్లా అని గుర్తు చేశారు. అయితే వైరా నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు.

# కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ.....

దాదాపు 1.94 లక్షల మెట్రిక్? టన్నుల యూరియా కొరత ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తాజాగా జులై నెలకు నిర్దేశించిన సప్లై ప్లాన్? ప్రకారం రాష్ట్రానికి 1.60 లక్షల మెట్రిక్? టన్నులు రావాల్సి ఉందన్నారు. కానీ అందులో 60 శాతం ఇంపోర్టెడ్? యూరియాను కేటాయించటం ఆందోళన కలిగిస్తోందని లేఖలో పేర్కొన్నారు. దిగుమతుల ద్వారా రాష్ట్రానికి రావాల్సిన యూరియా సకాలంలో రాష్ట్రానికి చేరుకునే పరిస్థితి లేదని, ఇప్పటి వరకు ఆ యూరియాను రవాణా చేసేందుకు అవసరమైన నౌకల కేటాయింపు జరగలేదని లెటర్‌లో ప్రస్తావించారు. దీంతో ఖరీఫ్? పంటలకు అనువైన సమయంలో యూరియా కొరత రైతులను ఆందోళనకు గురి చేస్తోందని మంత్రి తుమ్మల కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.

## సిగాచి క్షతగాత్రులకు అండగా ఉంటాము : మంత్రి దామోదర రాజనర్సింహ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** పాశమైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో తీవ్రంగా గాయపడి మదీనాగూడలోని ప్రణం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు దామోదర రాజనర్సింహ, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, తదితర నాయకులు పరామర్శించారు. ప్రణం ఆస్పత్రి ఎండీ డాక్టర్ గౌరవ్ ను అడిగి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.క్షతగాత్రులను పరామర్శించి, ప్రణం ఆసుపత్రి ఎండి గౌరవ్ ను అడిగి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు.ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్ , రాగం నాగేందర్ యాదవ్ , జగదీశ్వర్ గౌడ్ ,ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లు పాల్గొన్నారు.

# పల్లాను పరామర్శించిన ధర్మసాగర్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు



ధర్మసాగర్ జూలై 2 నమస్తే హైదరాబాద్ హైదరాబాద్లో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి కలిసి యోగక్షేమాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్న హన్మకొండ జిల్లా పరిషత్ మాజీ కోఆప్టెడ్ మెంబర్ జుబేద లాల్ మహ్మద్, మాజీ %వీూజ% బొడ్డు శోభసోమయ్య,మండల మహిళా నాయకురాల్లు కల్లెపు రాజమణి,తోకల లక్ష్మి,సురుగురి కవిత, బొడ్డు బక్కన్న తదితరులు పాల్గొన్నారు.

# తోట స్రవంతి అకాల మరణం బాధాకరం

## వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి





ధర్మసాగర్ జూలై 2 (నమస్తే హైదరాబాద్):ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామ మాజీ సర్పంచ్ తోట స్రవంతి అనారోగ్యంతో అస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం అత్యంత బాధాకరమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. పెద్దపెండ్యాలలోని వారి స్వగృహానికి వెళ్లి ఆమె భౌతికకాయనికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాధించాలని ప్రార్థించారు. ఎమ్మెల్యే గారి వెంట మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన బబ్బూరి శ్రీకాంత్ గౌడ్



నమస్తే హైదరాబాద్ (దే వరుప్పుల) : జుబ్లీహిల్స్ లో గల నివాసంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విదేశి పర్యటనకు వెళ్తున్న సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన జనగామ జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్. అలాగే శుక్రవారం 4వ తేదిన ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదినం సందర్భంగా ముందస్తుగా కేక్ కట్ చేసి, శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.శ్రీకాంత్ గౌడ్ తో పాటు వారి సోదరులు శివకుమార్ గౌడ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో పేద పిల్లలకు 25% సీట్లు ఇవ్వాలి..

## విద్యా హక్కు చట్టం అమలు చేయాలి

## మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. మైస. ఉపేందర్ మాదిగ

ధర్మసాగర్ జూలై 2 నమస్తే హైదరాబాద్ ప్రైవేట్ స్కూళ్లలో పేద పిల్ల లకు 25% సీట్లు కేటాయించి, విద్యా హక్కు చట్టం అమలు చేయాలని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మైస.ఉపేందర్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రం రూపొందించిన విద్యా హక్కు చట్టం 2009 అమల్లోకి వచ్చినప్పటికీ రాష్ట్రంలో పూర్తిస్థాయిలో ఎందుకు ఇంప్లిమెంట్ చేయలేదని ప్రశ్నించారు.విద్యాహక్కు చట్టం 2009లోని సెక్షన్ 121సీ ప్రకారం.. ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లను కేటాయించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం చొరవతిసుకొని ప్రైవేట్ స్కూల్ లలో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు



ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్ జూలై 2 (నమస్తే హైదరాబాద్): కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు వరంగా మారిందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.

వేలేరు మండల కేంద్రంలోని రైతు వేదికలో, ధర్మసాగర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వేలేరు మండలానికి చెందిన 17మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 17లక్షల 01వెయ్యి 972రూపాయల చెక్కులను అలాగే ధర్మసాగర్ మండలానికి చెందిన 71మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 71లక్షల





08వేల 236రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణీ చేశారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దరఖాస్తు చేసుకున్న 3నుండి 4నెలలలో లబ్ధిదారులకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా లబ్ధిదారులకు పారదర్శకంగా అందజేస్తున్నట్లు వెల్లడించారు. కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు వేలేరు మండలంలో 1061మందికి 9కోట్ల 85లక్షల 91 వేల 750 రూపాయలు, ధర్మసాగర్ మండలంలో 2139 మందికి 18కోట్ల 67లక్షల 18వేల రూపాయలను అందజేసినట్లు తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పేద ప్రజల సంక్షేమనికి కృషి చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న బియ్యం పంపిణీ, సన్నాలకు 500రూపాయల బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం మాత్రమేనని పేర్కొన్నారు.

గత పాలకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని భూ కబ్జాలు, అవినీతి, అక్రమాలు, వేల కోట్ల ఆస్తులు ఎలా సంపాదించుకున్నారో మనందరికీ తెలుసని అన్నారు. ఆనాడు గొప్పగా లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన కాళేశ్వరం ద్వారా 50వేల ఎకరాలకు కూడా సాగు నీరు అందలేదని, ఈ రోజు కాళేశ్వరం కుంగిపోయి, కూలిపోయే స్థితికి వచ్చిందని అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ మూడు పిల్లర్లే కదా బాగుచేస్తే సరిపోతుంది కదా అంటున్నారు. కానీ ఆ పని ఎవరూ చేయాలి.... ఇంజనీర్లు చేయాలి.... నిజంగా ఇంజనీర్లు చేస్తే ఇప్పుడు అది కూలిపోకపోయేదని, అన్ని మనకే తెలుసు, నా అంత తెలివి ఎవరికీ లేదు అని నీటి పారుదల ప్రాజెక్టులలో కేసీఆర్ జోక్యం చేసుకోవడం వల్లనే కాళేశ్వరం కూలిపోయిందని ఆరోపించారు. మనిషికి గుండె ఎంత ముఖ్యమో కాళేశ్వరం ప్రాజెక్టుకు మెడిగడ్డ అంత ముఖ్యమని మెడిగడ్డ లేకుండా కాళేశ్వరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసి కూడా బిఆరఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు పైన జరుగుతున్న న్యాయ విచారణలో కేసీఆర్, హరీష్ రావు అనేక తప్పిదాలకు పాల్పడ్డారు, కాళేశ్వరం కూలిపోవడానికి కేసీఆర్ హరీష్ రావులే కారణం అని తెలుతుందని విచారణ కమిటీ చెబుతోందని అన్నారు. ఈ విషయం ప్రజల్లోకి వెళ్లకుండా ప్రజలను తప్పుదారి పట్టించడానికి కృష్ణ, గోదావరి జలాలలో అన్యాయం జరుగుతుందని మాట్లాడడానికి కాస్త అయిన సిగ్గు ఉండాలని మండి పడ్డారు. గోదావరి పెన్నా నదుల అనుసంధానం ప్రతిపాదన గత ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, అప్పుడే టెండర్లు పిలిచారు పనులు ప్రారంభించారాని అన్నారు. ఇప్పుడు వాటికీ పేర్లు మార్చి గోదావరి పైన పోలవరం, కృష్ణ నది పైన బనకచర్ల లింక్ ప్రాజెక్టు అని పనులు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రాజెక్టులకు నాంది పలికింది కేసీఆరే అని అన్నారు. నది జలాలపైన బేషజాలు ఉంటే తెలంగాణ, ఆంధ్రలో ఉన్న అన్ని ప్రాజెక్టులను కట్టుకోవాల్సిందే రాయలసీమకు నీళ్లు ఇవ్వడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్ని రకాలుగా సహకరిస్తామని చెప్పిన కేసీఆర్ ఈ రోజు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ హక్కులే ముఖ్యమని, తెలంగాణకు చెందాల్సిన నది జలాలను మనం కాపాడుకుంటామని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులను ఆపి తీరుతామని అన్నారు. దానికి సంబందించిన ప్రయత్నాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని, కేంద్ర ప్రభుత్వంతో, కేంద్ర మంత్రులతో ముఖ్యమంత్రి గారు, నీటి పారుదల శాఖ అధికారులు అనేక సార్లు కలిసి విజ్ఞప్తి చేయడం వల్లనే బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు నిరాకరించిందని తెలిపారు. దీనిని ప్రజలందరూ గమనించాలని కోరారు. 10ఏళ్ళు అధికారంలో ఉండి వేల కోట్లు సంపాదించుకొని, ఆ అవినీతి సొమ్ముతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియా అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం చీమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా పేద ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అందించడంలో, రాష్ట్ర హక్కులను కాపాడడంలో వెనకడుగు వేసేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడివో, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా చేయడమే లక్ష్యం

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తయారు చేయాలన్నదే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. భూత్పూర్ మునిసిపాలిటీలోని కేవీఎన్ ఫంక్షన్‌హాల్‌లో మునిసిపల్ కమిషనర్ నురూల్ నజీబ్ ఆధ్వర్యంలో మహిళా సంఘాలు బుధవారం ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తోందన్నారు. ఆర్టీసీ బస్సులను అద్దెకు నడుపుకోడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళా సంఘాలకు అవకాశం ఇచ్చారన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లను సంఘాలకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు.

## ఇందిరా మహిళా శక్తి కుట్టుమిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల లో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వీణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని , కటింగ్ మెషిన్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , శేరిలింగంపల్లి యుసిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరిలతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మొట్టమొదటి ఇందిరా మహిళా శక్తి కుట్టు కేంద్రంను ప్రారంభించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ప్రతిఒక్క మహిళా స్వయం సహాయక సంఘాలలో చేరి ప్రభుత్వం అందిస్తున్న టువంటి సంక్షేమ పథకాలతో పాటు ఆర్థికంగా ఎదగడానికి బ్యాంకుల ద్వారా రుణాలు సదుపాయం పొంది అభివృద్ధి చెందాలని సూచించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన గొప్ప పథకం ఇందిరా మహిళా శక్తి పథకమని అన్నారు. మహిళా



సోదరిమణులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ఏ చిన్న సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండ పరిష్కరిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మంత్రి ప్రగఢ సత్యనారాయణ, విష్ణువర్ధన్ రెడ్డి, %వీణ% ఇబ్రహిం, సురేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్, కాజా, లక్ష్మణ్, కృష్ణ యుసి డి సిబ్బంది, మహిళా సమైక్య సభ్యులు స్వయం సహాయక సంఘాల యొక్క సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లోని ప్రజలు ఐకమత్యంగా ఉండాలి - డీఎస్పీ ప్రసన్నకుమార్

**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 02** గ్రామాల్లోని ప్రజలు ఐకమత్యంగా ఉండాలని సూర్యాపేట డీఎస్పీ వడ్డే ప్రసన్న కుమార్ అన్నారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో జిల్లా ఎస్పీ కె నరసింహ ఆదేశాల మేరకు నిర్వహించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.
ప్రజల రక్షణ కోసమే పోలీసు వ్యవస్థ ఉందని, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల, యువత గంజాయి, డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో రోజురోజుకు మనుషుల్లో అసహనం






పెరుతుందని ఇది నేర ప్రవృతికి దారితీస్తుందన్నారు. ప్రతి వ్యక్తి తనకుతాను ప్రశాంతంగా ఉంటూ ఎదుటివారిపై ఈర్ష్యద్వేషాలను ప్రదర్శించకుండ ఉండాలన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం, శాంతిభద్రతలు అదుపులో ఉంటే గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని, గ్రామాల్లో వర్గాలుగా ఏర్పడి ఎప్పుడు గొడవలు పడుతూ ఉంటే గ్రామాభివృద్ధి కుంటు పడుతుందన్నారు. అనంతరం పోలీసు కళాబృందం సభ్యులు సైబర్ నేరాలపై, అన్‌లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్ మత్తు మందులపై, రోడ్డు ప్రమాదాలపై కళా ప్రదర్శన ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం.ఐలయ్య, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జీ యల్లయ్య, గోపయ్య, చారి, కృష్ణ, పోలీస్ సిబ్బంది రవీందర్, శ్రీకాంత్, సైదులు, పంచాయతీ కార్యదర్శి గోపి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# 4న నగరానికి మల్లికార్జున ఖర్గె రాక

<u>ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం</u>

<u>-కార్పొరేటర్లు, డివిజన్ కోఆర్డినేటర్లు ,డివిజన్ అధ్యక్షులతో సన్నాహక సమావేశం</u>

**ఉప్పల్, జులై 2(నమస్తే హైదరాబాద్):**
జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గె ఈనెల 4న నగరానికి రానున్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో నిర్వహించిన సన్నాహక సమావేశం బుధవారం ఉప్పల్ లో జరిగింది. జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,కో ఆర్డినేటర్లు గజ్జల కాంతం ,శశికళ యాదవ్ ,మిథున్ రెడ్డి హాజరై మాట్లాడారు.
వార్డు, గ్రామ కమిటీ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే ఈ ఆత్మీయ సమ్మేళనంలో కలువనున్నట్టుగా తెలిపారు. అనంతరం జరిగే బహిరంగ సభలోను ఖర్గె ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతారన్నారు.
జాతీయ అధ్యక్షులు తొలిసారిగా రాష్ట్రానికి





వస్తున్నట్టుగా చెప్పారు. గ్రామ, వార్డు కమిటీలను ఒక జాతీయ అధ్యక్షులు కలువడం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్,చర్లపల్లి,కాప్రా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి ,రజిత పరమేశ్వర్ రెడ్డి,స్వర్ణరాజ్ శివమణి ,ఉప్పల్ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ ,రఫీక్ ,విజయ్,శ్రీకాంత్ గౌడ్,కోలేపాక అంజన్న,కాప్రా సాయి గౌడ్,కాశెట్టి ప్రసాద్,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి,నాగ శేషు,ఉప్పల్ యూత్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్, కోఆర్డినేటర్లు సీత రామ్ రెడ్డి ,రాజేందర్ ,సింగి రెడ్డి ధన్ పాల్ రెడ్డి,అంజి రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్,ప్రకాష్ రెడ్డి,రఘుపతి రెడ్డి ,రామకృష్ణ పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు

### ఖర్గే సభను విజయవంతం చేయాలని నాయకులకు సూచించిన మంత్రి



**ఉప్పల్, జూలై 2 (నమస్తే హైదరాబాద్):** మేడ్చల్ మల్కాజిగిరి ఇన్ చార్జీ మంత్రి శ్రీధర్ బాబు ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కలిసి పార్టీ బలోపేతం కోసమే చర్చించారు. ఈ నెల 4 వ తేదీన జరిగే గ్రామ, మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల బహిరంగ సభకి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొంటున్న సభను విజయవంతం చేసేందుకు భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలను తరలించి విజయవంతానికి కృషి చేయాలని వారికి మంత్రి ఆదేశించారు. మొదటిసారి రాష్ట్రానికి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు వస్తున్న నేపథ్యంలో ప్రతి కార్యకర్త తన వంతు బాధ్యతగా గుర్తించి సభను విజయవంతం చేయడానికి నాయకులు కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి , గడ్డం రవి కుమార్, యువజన కాంగ్రెస్ మాజీ జాతీయ కోఆర్డినేటర్ వినోద్ ముదిరాజ్, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న ఎస్ టి పి ప్లాంట్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే





**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):** బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలాజీ నగర్ డివిజన్లోని నూతనంగా నిర్మిస్తున్న ఎస్టిపి ప్లాంట్ పనులను పర్యవేక్షించారు. అలాగే అంబేద్కర్ నగర్ కాలనీలో డ్రైనేజ్ సమస్యపై కోర్టు అసోసియేషన్ సభ్యులతో చర్చించి సమస్య పరిష్కరించే దిశగా సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్.టి.పి ప్లాంట్ల నిర్మాణం పూర్తయితే నియోజకవర్గంలోని మురుగునీటి సమస్య పరిష్కారమయి అలాగే దోమల బెడద కూడా తగ్గుతుందని ప్రజల ఆరోగ్యమే పరమావధిగా ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ ఆధ్వర్యంలో కుకట్ పల్లి నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో ఎస్టిపి ప్లాంట్ల నిర్మాణం చేపట్టామని,ఇందులో భాగంగానే అవి పూర్తయ్యే దశకు చేరుకున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు,డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదనలను వెనక్కి పంపిన కేంద్రం.

బనకచర్ల ప్రాజెక్ట్‌తో తమ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్ర జలశక్తి శాఖకు చేసిన ఫిర్యాదుల ప్రభావం కనిపిస్తోంది. పోలవరం %-% బనకచర్ల ప్రాజెక్ట్‌కు ప్రస్తుత దశలో పర్యావరణ అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ఈ ప్రాజెక్ట్‌పై పలు సందేహాలు ఉన్నాయని వెల్లడించింది. ఈ నేపథ్యంలో బనకచర్ల ప్రాజెక్ట్‌కు ఇప్పుడే అనుమతులు ఇవ్వలేమని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌పై ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్ర పర్యావరణ నిపుణుల మదింపు కమిటీ వెనక్కి పంపింది. అంతే కాకుండా ఏపీ ప్రభుత్వానికి మూడు కీలక సూచనలు చేసింది. 1. ప్రాజెక్టు ప్రతిపాదకులు (%ఝా%) కేంద్ర జల సంఘం (%జఔజ%) సహాయంతో వరద నీటి లభ్యతపై సమగ్ర అధ్యయనం చేయాలి.

## ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారుల తనిఖీలు..

### కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే ఆహార నిరోధక చట్టం ప్రకారం విక్రయదారులపై కేసులు నమోదు చేస్తాం..





నమస్తే హైదరాబాద్ : కల్తీ ఆహారం కాలం చెల్లిన తను పదార్థాలతో ప్రజల ప్రాణాలతో చిలకడమారుతున్న వ్యాపారులపై జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులు గజ్వేల్ పట్టణంలోని పలు వ్యాపార సంస్థలపై దాడులు నిర్వహించారు. పట్టణంలోని సాయి ట్రేడర్స్ లో కాలం చెల్లిన మంచినీళ్ల బాటిళ్లను విక్రయించారు. వినియోగదారుడు వాటిని గమనించకుండానే బాటిల్ నీళ్లు నా వెంటనే నీటిలో దుర్వాసన రావడంతో వినియోగదారుడు బాటిల్ పై ఉన్న ఎక్స్పరి డేట్ ను పరిశీలించి విక్రయదారుని నిలదీయడంతో తనకు ఏమి సంబంధం లేనట్లు సమాధానం ఇవ్వడంతో బాధితుడు జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన అధికారులు వెంటనే షాపులపై తనిఖీలు నిర్వహించి పలు నమూనా శాంపిలను తీసుకొని పరీక్షలకు పంపారు జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ కాలం చెల్లిన ఆహార పదార్థాలు కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే ఆహార నిరోధక చట్టం ప్రకారం విక్రయదారులపై కేసులు నమోదు చేస్తామని జిల్లా అధికారి జయరాం తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి.-ఎస్ఐ శంకర్



నమస్తే హైదరాబాద్ :ట్ సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై శంకర్ అన్నారు.. మండల పరిధిలోని గడి పెద్దాపూర్ జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు సైబర్ నేరాలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మితిమీరిన స్మార్ట్ ఫోన్ల వినియోగం వల్ల, ఇది వ్యసనమై ఆరోగ్యంతో పాటు అనేక అనర్థాలు జరుగుతున్నాయని, స్మార్ట్ ఫోన్లు మంచి కోసమే వాడాలని సూచించారు. తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్ , ఓటిపిల పట్ల అప్రమత్తంగా మెలగాలని, కొరియర్ పేరుతో మోసాలు, ఓటిపి , లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్ అంటూ నేరగాళ్లు కొత్త రకం మోసాలకు పాల్పడుతున్నారని, వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని , ఉద్యోగాలు ఇప్పిస్తామని, చెబితే నమ్మరాదని ఏదైనా అనుమానం కలిగితే జరిగితే పోలీసులకు సంప్రదించాలని కోరారు. సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ఐ గాలయ్య, ప్రధానోపాధ్యాయులు, నర్సింలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘట్కేసర్ మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ నియామకం



ఘట్కేసర్ (నమస్తే హైదరాబాద్ ):మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా
ఘట్కేసర్ మండలం
మహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న గారి ఆదేశాల మేరకు సంస్థాగత నిర్మాణంలో భాగంగా
మండల సదస్సు ఏర్పాటు చేసి
పూర్తిస్థాయి మండల కమిటీ నిర్మాణం జరిగింది
ఈ సదస్సు జిల్లా అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ అధ్యక్షతన
సీనియర్ రాష్ట్ర నాయకులు ఏనూతుల నాగేష్ మాదిగ సమన్వయంతో జరిగింది
ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇంచార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ , ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు కేశాపగా రాంచందర్ మాదిగ హాజరయ్యారు
మాదిగ యువకులతో నూతన నాయకులని ఎమ్మార్పీఎస్ లో భాగస్వామ్యం చెయ్యాలని కృష్ణ అన్న ఆదేశాలతో సదస్సు నిర్వహించి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది
అనంతరం నూతన మండల కమిటీ నియమించడం జరిగింది
ఘట్కేసర్ మండల అధ్యక్షులుగా -గుండె ఉపేందర్ మాదిగ , ప్రధానకార్యదర్శిగా -జమ్మిగారి గణేష్ మాదిగ , గంగి వంశీ మాదిగ ,అధికార ప్రతినిధిగా - ఏనూతుల సూర్య మనోజ్ మాదిగ , పసుమాల విజయ్ మాదిగ , ఉపాధ్యక్షులుగా ఆడెపు మహేందర్ మాదిగ ,పసుమాల అజయ్ మాదిగ , ఎర్రోళ్ల గిరి మాదిగ ,సహాయ కార్యదర్శిగా -చెరుకూరి ప్రదీప్ మాదిగ ,ప్రచార కార్యదర్శిగా - పెరుమాండ్ల రవి మాదిగ ,సాయిబాబా మాదిగ ,జిట్టా మహేష్ మాదిగ , సలహాదారులుగా -మొలుగురం నరేందర్ మాదిగ , ఇరిటం జగదీశ్ మాదిగ , మిగితా కార్యవర్గ సభ్యులు నియమితులయ్యారు
ఈ సదస్సు లో సీనియర్ నాయకులూ సగ్గు శివ మాదిగ ,మొలుగురం నరేందర్ మాదిగ , గంగి జగన్ మాదిగ , ఇరిటం జగదీశ్ మాదిగ , రాంచందర్ మాదిగ , కిన్నెరా రవి మాదిగ , నవీన్ మాదిగ , రవి మాదిగ , రమేష్ మాదిగ మరియు వివిధ గ్రామా శాఖ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారూ

## రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని వెంటనే తొలగించాలి

### అధికారులను ఆదేశించిన కార్పొరేటర్





నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి): నిన్నటి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని ఇంద్రహిల్స్ కాలనీలో రోడ్డు పైన వరదనీరు చేరి ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా సమస్యను కార్పొరేటర్ స్వయంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు మీద నిలిచిన వర్షం నీరును వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. ఇప్పటికే సీసీ రోడ్డు మంజూరైఉంది కాబట్టి త్వరలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, వెంకట్ నాయక్, శివరాజ్ గౌడ్, పోశెట్టి గౌడ్, నరసింహులు, సిద్దయ్య, సత్యనారాయణ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలోని పద్మావతి కన్వెన్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం "!





నమస్తే హైదరాబాద్ : చేవెళ్ల పట్టణ సమీపంలోని పద్మావతి కన్వెన్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు గ్రామ స్థాయి కమిటీ సభ్యుల తో సమావేశం నిర్వహించిన %ూజజ% వైస్ ప్రెసిడెంట్, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జి బొంతు రామ్మోహన్, నారాయణ పేట శాసనసభ్యులు పర్ణిక రెడ్డి , చేవెళ్ల స్థానిక శాసనసభ్యుడు కాలే యాదయ్య, జై బాపు, జై భీం, జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా ఎల్లుండి నాలుగవ తేదీ శుక్రవారం నాడు హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగే సభకు ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ,, హాజరవుతున్న సందర్భంగా పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, గ్రామ కమిటీల సభ్యులు, పార్టీ ముఖ్యనాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి, సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఎల్బీ స్టేడియంలో 4వ తేదీన జరిగే ఖర్గే, సభను విజయవంతం చేయాలి:

### చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్ "!



నమస్తే హైదరాబాద్ : చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు , పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై జిల్లా అధ్యక్షుడు %ఖఖీ×ణజ% చైర్మన్ చల్ల నరసింహా రెడ్డి చేవెళ్ళ పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ , జనరల్ సెక్రటరీ సుబ్బా రావు , నారాయణ పెట్ ఎం ఎల్ ఏ పర్ణిక రెడ్డి మరియు ముఖ్య నాయకులు సమావేశమై

జై బాపు, జై భీం, జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా జూలై 4వ తేదీన హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో జరిగే సభకు ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, రానున్న సందర్భంగా పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీల సభ్యులు సభకు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలనీ దిశ నిర్దేశం చేశారు...

# నియోజకవర్గ బాధ్యతలకు బిఆర్ఎస్ లో దళితులే లేరా..?

## స్థానిక ఎన్నికలతో బిఆర్ఎస్ భూస్థాపితం ఖాయం





**నమస్తే హైదరాబాద్ : ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 02:–** వర్ధన్నపేట నియోజక వర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ %ఠ% బ్లాక్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి %ఠ% ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య లు మాట్లాడుతూ 35 సంవత్సరాల తన ఉద్యోగ ప్రస్థానంలో ఎన్నో అవార్డులు రివార్డులు పొంది ఉద్యోగంలో అత్యున్నత హోదాలో పదవి విరమణ పొంది మరలా ప్రజాసేవకు పునరంకితమై నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ నియోజకవర్గ ప్రజలతో మమేకమవుతూ నియోజకవర్గ ప్రజల మన్ననలను పొందుతూనే నియోజకవర్గాన్ని తనదైన శైలిలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోతున్న ప్రియతమ నాయకులు పేదలపెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దళితజాతి ముద్దుబిడ్డ వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ని బిఆర్ఎస్ నాయకులు విమర్శించడం సిగ్గుచేటు బిఆర్ఎస్ నాయకులు వారి స్థాయిని మరిచి స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి నియోజకవర్గ ప్రజలలో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు వారి అక్కస్సును వెళ్లగక్కుతూ విమర్శిస్తున్నారు. వారి హేయమైన విమర్శలు మానుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ %ఠ% బ్లాక్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి %ఠ%కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు %ఠ% వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య లు డిమాండ్ చేశారు.

ఆరు పర్యాయాలు ఏమ్మెల్యే గా ఒక్కసారి ఎంపీగా చేశానంటున్న ఎర్రబెల్లి దయాకర్ రావు వర్ధన్నపేట నియోజకవర్గంలోని దళితులను రాజకీయంగా గానీ,ఆర్థికంగా గానీ ఏ ఒక్క దళితున్ని ఎదగనిచ్చాడో? సమాధానం చెప్పాలనీ ప్రశ్నించారు.

బిఆర్ఎస్ పార్టీ నాయకత్వాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

కానీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే, ఒక నిరుపేద దళితున్ని అయిన నన్ను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కు మార్కెట్ కమిటీ చైర్మన్ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది.



పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా పని చేసి ఈ నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు కొత్త భవనాలను ఇవ్వలేదు,కనీసం సర్పంచ్ లకు నిధులు ఇవ్వలేదు.

దయాకర్ రావు ది జనరల్ నియోజకవర్గం పాలకుర్తి అక్కడ ఓడినవ్,అక్కడనే తిరగాలి కదా,ఈ దళిత నియోజకవర్గంలో నీకేమి పని? అని ప్రశ్నించారు.

ఒక్క దళితుడిని రాజకీయంగా ఏదిగనిస్తే దొర పెత్తనం నడువదనే,ఏ ఒక్క దళితున్ని రాజకీయంగా ఎదుగనియ్యలేదు.

కేర్ నాగరాజు ఎస్.ఐ నుండి సి.పీ స్థాయి దాకా ఎదిగిన వ్యక్తి నాగరాజు మీద ఆధారపడిన రోజులు (దయాకర్ రావు) ఉన్నాయి.డిపార్ట్మెంట్ లో పనిచేసినప్పుడు కేర్ నాగరాజు ని కేసీఆర్ ప్రభుత్వం ప్రశంసించిన విషయం దయాకర్ రావు అప్పుడే మర్చిపోయారా...?

నీలాగ రేషన్ డీలర్ స్థాయి నుండి దొర అనే కార్డ్ తో రాజకీయాలకు వచ్చినావు,దొర సహకారంతోనే రాజకీయంగా ఎదిగిన విషయం ఈ నియోజకవర్గ ప్రజలకు తెలియనిది కాదు.

కానీ ఎమ్మెల్యే గా నాగరాజు కాంగ్రెస్ పార్టీ బిఫాం,రేవంత్ రెడ్డి చర్మిష వల్లా గెలుపొందారు. కోనారెడ్డి చెరువు మీ (బారాస) హయములో తెగిపోతే గత పదేళ్లుగా మీరు (బారాస) పట్టించుకోలేదు ఆనాడు కనీసం అసెంబ్లీలో మాట్లాడని చరిత్ర మీది.కానీ ఎమ్మెల్యే నాగరాజు గారు అసెంబ్లీ సెషన్లో కోనారెడ్డి చెరువు గురించి మాట్లాడి ఎండనక ,వాన ఆనక, వడగాల్లను సైతం లెక్క చేయకుండా కోనారెడ్డి చెరువు నుండి రోళ్ళకల్లు చెరువు వరకు నడిచి సొంత ఖర్చుతో కాలువలను జెసిబిలతో సాపు చేయించి రైతులకు సాగునీరు అందించిన ఘనత ఎమ్మెల్యే నాగరాజు ది.

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేసిన సాహసోపేతమైన పనులను బిఆర్ఎస్ నాయకులు మరిచిపోతే నియోజకవర్గ ప్రజలు మర్చిపోరు దయాకర్ రావు. బారాసా వాళ్ళు విమర్శించడం కాదు చేతనైతే సర్పంచ్,ఎంపీటీసీలుగా గెలుపొంది మీ సత్తా ఏందో చాటాలి.

గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వని ఇండ్లు ఇవ్వని చరిత్ర మీది.

పది సంవత్సరాల తర్వాత ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు మళ్ళీ ఇప్పుడు రేషన్ కార్డులు, ఇండ్లు ఇస్తున్న చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది.ఒక దళిత ఎమ్మెల్యే నాగరాజు ని లేనిపోని విమర్శలు చేస్తున్నా దయాకర్ రావు ని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో దళిత కాలనీలలో తిరుగనివ్వమని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట టౌన్ ప్రసిడెంట్ మైస సురేష్,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు తుల్ల రవి,జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్,ఎక్స్ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపెల్లి యాదగిరి,యూత్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం,గుజ్జ రవీందర్ రెడ్డి,నూనవాత్ భీమా నాయక్,కొండేటి బాలకృష్ణ,ఎండి అక్బర్,శ్రీపాది సతీష్,మరుపట్ల సాయికుమార్,చిదుముల్ల భాస్కర్,తాళ్ళ పెల్లి యాదగిరి గౌడ్, నల్లతీ గల రవి, చిటూరి రాజు,బెజ్జం పాపారావు,కొండేటి మధుకర్,తాటికాయల కుమారస్వామి,ఆరేల్లి ప్రభాకర్, దుబ్బాక శివ,ఎలికట్టే చిన్న రాజు, ఐత సుధాకర్,దామర ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నాటికి ప్రతికాలనీలో చుక్కనీరు నిల్వకుండా ప్రత్యేక చర్యలు

ప్రజల అవసరాల దృష్ట్యా సమవుజ్జిగా అభివృద్ధి పనులు, చేపిస్తా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలీ

వర్షాకాలం సమీపిస్తున్న క్రమంలో నిర్ణీత సమయంలో రోడ్లు,డ్రైన్ నిర్మాణాలు పూర్తి చేపిస్తా

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గ్రహానికి పూలమాలవేసి జై అని నినాదాలు చేసిన ఎమ్మెల్యే, మేయర్

వర్షం లో సైతం ఎస్సీ, బీసీ కాలనీలో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే నాగరాజు

మేయర్ గుండు సుధారాణి









**నమస్తే హైదరాబాద్ : ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 02:–**వచ్చే ఎన్నికల నాటికి ప్రతి కాలనీలో చుక్క నీరు నిల్వకుండా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం రోజున వర్ధన్నపేట నియోజవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ పరిధిలోని పైడిపల్లి గ్రామంలో కొత్తగూడెం, ఎస్సీ, బీసీ కాలనీలో చిన్నపాటి వర్షానికే డ్రైనేజ్ నీళ్లు ఇళ్ళలోకి వస్తున్నాయని స్థానిక నాయకులు, ప్రజలు సమాచారం అందించగా నేడు క్షేత్రస్థాయిలో నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకొని త్వరితన పనులు పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే నాగరాజు.

తొలుత పైడిపల్లి గ్రామం లోని పలు కాలనీ ప్రజానీకం ఎమ్మెల్యే నాగరాజు, మేయర్ సుధారాణి ని ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఎస్సీ, బీసీ కాలనీ లో నిల్వ ఉన్న నీటినీ సందర్శించి వెంటనే యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి ఈ సమస్య తీర్చే విధంగా గుర్తు చేస్తానని ఎన్నిక ప్రజలకు ఎమ్మెల్యే, మేయర్ హామీ ఇచ్చారు.

తదనంతరం అంగన్వాడి స్కూల్, ప్రభుత్వ పాఠశాలను సందర్శించి శిథిలావస్థలో ఉన్న కొన్ని తరగతి గదులను పరిశీలించి సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా మరమ్మత్తులు చూపిస్తానని తెలియజేస్తూ పిల్లలతో సరదాగా మాట్లాడే పిల్లలు తినే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అక్షయపాత్ర ద్వారా మరింత నాణ్యమైన భోజనం త్వరలో అందించే విధంగా కృషి చేస్తున్నామని వారికి తెలియజేశారు.

అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మేయర్, కార్పొరేటర్ తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి జై భీమ్ అని నినాదాలు చేశారు. అంబేద్కర్ సంఘం వారు మేయర్, ఎమ్మెల్యే కు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు.

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:–

స్థానిక ప్రజల అవసరాల దృష్ట్యా సమవుజ్జిగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు అన్నారు.వర్షాకాలంలో సమీపిస్తున్న క్రమంలో నిర్ణీత సమయంలో రోడ్లు,డ్రైన్ నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు.స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.

అభివృద్ధి కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ప్రజలు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరిస్తే ఒక్కొక్కటిగా చేసుకుంటూ వస్తున్నాయి పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమం సమవుజ్జీగా చేస్తున్నామని తెలిపారు.గడిచిన పదేండ్లలో చాలా కాలనీలలో డ్రైన్ మరియు సీసీ రోడ్ల అవసరం ఉన్నదని క్రమేపీ మున్సిపల్ నుంచి ఆర్ అండ్ బి నుంచి నిధులను తీసుకుని వస్తు పనులను చేపిస్తున్నమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానికకార్పొరేటర్ జన్ను శీభరాణి – అనిల్ కుమార్, నాయకులు జన్ను అరుణాకర్, జన్ను సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బోయినీ ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు బుద్దే పెద్దన్న, రైతు రాజు, బిజిలి సంపత్, ప్రజా ప్రతినిధులు, డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**నమస్తే హైదరాబాద్ :** ఈరోజు నక్కపల్లి మండలం నక్కపల్లి %గ్రా% హైస్కూల్ లో హెడ్ మాస్టర్ వి శ్రీలక్ష్మి గారు ఆధ్వర్యంలో నక్కపల్లి మండల అధ్యక్షులు పోలినాటి నానాజీ గారు రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పాకలపాటి రవిరాజు గారు పాయకరావుపేట అసెంబ్లీ కన్వీనర్ శ్రీరంగం రమేష్ మండల మాజీ అధ్యక్షులు కోసూరు శ్రీను మహిళా అధ్యక్షురాలు బుద్దాల నాగమణి దాడిశెట్టి ఈశ్వరావు బంగారు శివ ఏడిది కృష్ణ కిల్లాడ రాజు దేవర రామకృష్ణ ఈగల వెంకటేశ్వరావు ఈగల త్రినాదమ్మ ఈగల తాతలు పాల్గొని మొక్కలు నాటారు

## అంతర్జాతీయ డాక్టర్స్ డే డాక్టర్లకు సన్మానం






**నమస్తే హైదరాబాద్ :** పట్టణంలోని వాసవి క్లబ్ లెజెండ్స్, వనిత క్లబ్ ల ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ "డాక్టర్స్ డే"" సందర్భంగా కందుకూరు కోవూరు రోడ్డు లోని హరిణి ప్రజా వైద్యశాల డాక్టర్ తన్నీరు మల్లికార్జున ని సన్మానించి మొక్కని అందజేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ మొట్టమొదటి డాక్టర్ బీసీ రాయ్ జయంతి సందర్భంగా ఆయన గుర్తుగా డాక్టర్స్ డే ని జరుపుకుంటున్నామని అన్నారు. కరోనా సమయములో తమ ప్రాణాలకు తెగించి ఎంతోమంది ప్రజలను కాపాడిన డాక్టర్ దేవుళ్లకు ధన్యవాదాలు. సమాజంలో నిరంతరం ప్రజలకు సేవలు చేస్తున్న డాక్టర్ లందరికీ వాసవి క్లబ్ తరఫున డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో సేవలు అందిస్తున్న వాసవి క్లబ్స్ వారిని డాక్టర్ మల్లికార్జున రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ లెజెండ్స్ సెక్రటరీ గాధం శెట్టి మణికుమార్, ట్రెజరరీ కొణిజేటి విజయ్ కుమార్,వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ నారాయణ సుకన్య, ట్రెజరరీ తటవర్తి బీబీ జానమ్మ,జెడ్. సి. కొత్తూరి నటరాజకుమారి, ఆర్.సి. కోట వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా వాసవి సేవాదళ్ ఉపాధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు

తిరుపతి, జూలై 1 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట బుధవారం నుంచి ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ప్రారంభం కానుంది. దీనికోసం అన్ని నియోజకవర్గాల్లోనూ పార్టీ యంత్రాంగం కసరత్తు పూర్తి చేసింది. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ విదేశీ పర్యటనలో ఉన్నందున.. ఆ నియోజకవర్గం మినహా మిగిలిన అన్నిచోట్లా అధికార పార్టీ నేతలు జనం బాట పట్టి.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించనున్నారు. సమస్యలనూ తెలుసుకునే ప్రయత్నం చేయనున్నారు. పాడైన రోడ్లు బాగుపడడం, కొత్తగా సీసీ రోడ్ల నిర్మాణం, పెరిగిన సంక్షేమ పింఛను, తల్లికి వందనం, ఉచిత వంట గ్యాస్ వంటి పథకాల అమలు నేపథ్యంలో టీడీపీ శ్రేణులు ధైర్యంగా జనంలోకి వెళ్ళగలిగే వాతావరణం నెలకొని ఉండటంతో ఆ పార్టీలో ఉత్సాహపూరిత వాతావరణం కనిపిస్తోంది.

తిరుపతి: సుందరయ్యనగర్‌లో మొదలు తిరుపతి నియోజకవర్గానికి సంబంధించి ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని చేపట్టేందుకు పెద్ద కసరత్తే నడిచింది. పార్టీ పరిశీలకుడు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజా మంగళవారం తిరుపతి చేరుకుని పార్టీ నేతలతో సమావేశమయ్యారు. బుధవారం ఉదయం 8 గంటలకు 34వ డివిజన్ పరిధిలోని సుందరయ్య నగర్ నుంచీ జనంలోకి వెళ్ళనున్నారు. అనంతరం క్లస్టర్ల వారీగా ఆయా ప్రాంత నేతలు కార్యక్రమాన్ని చేపట్టేలా నిర్ణయించారు. తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మలతో పాటు ముఖ్య నేతలు హాజరు కానున్నారు.

## సమాజంలో అత్యంత పవిత్రమైనది వైద్య వృత్తి -మండల వైద్యాధికారి



**నమస్తే హైదరాబాద్ :** సమాజం లో అత్యంత పవిత్రమైన వృత్తి వైద్య వృత్తి అని, ఆత్మకూర్ ఎస్ మండల వైద్యాధికారి మౌనిక అన్నారు.

జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఆత్మకూర్ (ఎస్ )మండల కేంద్రంలోని పీహెచ్సీ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కందగట్ల ప్రభుత్వ హాస్పిటల్ పనిచేస్తున్న డాక్టర్ బంక వీరేందర్ నాధ్ ను శాలువా, పూల బొకే తో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, డాక్టర్లు సమాజానికి ఎంతో విలువైన సేవలు అందిస్తారని, మానవతా దృక్పథంతో చేసే పవిత్రమైన వృత్తి లో డాక్టర్లు ఉండడం వారి అదృష్టమని తెలిపారు. మండలంలోని ప్రభుత్వ వైద్య రంగంలో పనిచేస్తున్న డాక్టర్లు మంచి సేవలు అందిస్తున్నారని కితాబునిచ్చారు. ఈ సేవలను ఇలాగే కొనసాగించడమే కాకుండా, మానవత్వాన్ని స్పృశించే విధంగా సేవలందించాలని కోరారు. భవిష్యత్తులో జిల్లా ప్రజల కు ఇంకా మంచి వైద్య సేవలు అందించి అందరి మన్ననలను పొందాల్సిందిగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మౌనిక, సి హెచ్ ఓ యాదగిరి, సూపర్వైజర్ మాణిక్యమ్మ, హెల్త్ అసిస్టెంట్ కొండ శ్రీను ,రాజేంద్రప్రసాద్ ,పిహెచ్సి సిబ్బంది ,డాక్టర్స్, ఏఎన్ఎం ,లు ఆశాలు పాల్గొన్నారు.



## పొగాకు గిట్టుబాటు ధర కల్పించే వరకు ఉద్యమానికి అండగా రైతు సంఘం



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే వీరారెడ్డి . ఆరుగాలం శ్రమించి పండించిన పొగాకు పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు సంఘం అండగా ఉ ంటుందని పిలుపునిచ్చారు. రైతుల కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టామన్నారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అయన విమర్శించారు. రైతులు పండించిన ఏ పంటకు సరైన గిట్టుబాటు ధర లేదని ఎద్దేవా చేశారు. పొగాకు రైతులు పండించిన పంటలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించకుండా కాలయాపన చేస్తున్నాయని ధ్వజమెత్తారు. ఆనాడు వైసిపి ప్రభుత్వం ఈనాడు కూటమి ప్రభుత్వం దొందు దొందేనన్నారు. పొగాకు పంట పండించిన రైతులు వ్యాపారుల సిండికేట్ దెబ్బకు కుదేలవుతున్నారన్నారు. రైతులు పండించిన పొగాకు గతంలో క్వింటా రూ 36000 పలికిన నేడు రూ 28000 ఇవ్వటం లేదన్నారు. వ్యాపారుల సిండికేట్ ముసుగులో రైతులను దగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు సంఘటితమై ఉద్యమాలకు నాంది పలికితేనే ప్రభుత్వాలు దిగివస్తాయని ధ్వజమెత్తారు. కందుకూరు వేలం కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం,సి పి ఐ నాయకుల బృందం సందర్శించి పొగాకు కొనుగోలును పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం పొగాకు పంట కొనుగోలు చేయకుండా చోద్యం చూస్తుందని తెలిపారు. పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయశ్రీ పొగాకు కొనుగోలు పై పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాపారులు బోర్డు ఉన్నతాధికారులు పొగాకు రైతుకు గిట్టుబాటు ధర కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. వేలంకేంద్రంలో రైతులు తెచ్చిన పొగాకు కుంటి సాకులతో వెనక్కి పంపటం దారుణమైన చర్యని అన్నారు నోబిడ్, సి ఆర్ లు పేరుతో తెచ్చిన పొగాకు బెల్లును వెనక్కి పంపిస్తే రైతు ఆ బెల్ ఇంటికి తీసుకెళ్లాలంటే ఎన్నో ప్రయాసలు గురికావాల్సి వస్తుందని తెలిపారు. వ్యాపారులు సిండికేట్ అయ్యి ధరలు పెరగకుండా చూస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎస్టీసీ ద్వారా కానీ బోర్డు ద్వారా గాని కొనుగోలు జరిపించి రైతులని ఆదుకొని ఈ సంవత్సరం నష్టాల నుంచి కాపాడాలని కోరారు. రైతులకు అండగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పనిచేస్తుందని తెలిపారు. సిపిఐ నెల్లూరు జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య మాట్లాడుతూ రైతులు తెచ్చిన పొగాకును వెనక్కి తీసుకు వెళ్లకుండా పొగాకు వేలంకేంద్రం అధికారులు చూడాలని తెలిపారు. పొగాకు కంపెనీలపై ఒత్తిడి తెచ్చి రైతుల పొగాకును గిట్టుబాటు ధరలకు కొనే విధంగా చర్యలను తీసుకోవాలని కోరారు. రైతులకు సిపిఐ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం కేంద్ర వాణిజ్య శాఖ మంత్రికి పుగాకు రైతుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని వేలం నిర్వహణ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఆనందమోహన్ రైతు నాయకులు వెంకటేశ్వర్లు, సుబ్బారావు, కిరణ్, కోటేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగును విజయవంతం చేద్దాం



**నమస్తే హైదరాబాద్ :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగును విజయవంతం చేద్దామని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ టీడీపీ శ్రేణులతో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని, అభివృద్ధిని తెలియపరుస్తూ ఇంటింటికి వెళ్దామని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి వచ్చే అభిప్రాయాలను సేకరిస్తూ మై టిడిపి యాప్ లో పొందుపరచాలని తెలిపారు. బూత్ లెవెల్ లోని కార్యకర్తలు, ఇంచార్జిలు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని, యూనిట్ ఇన్చార్యులు క్లస్టర్ ఇంచార్జిలు వారికి సహకారం అందించాలని తెలిపారు.



జూలై 2వ తేదీ బుధవారం కావలి పట్టణంలోని 15వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నానని, డోర్ టు డోర్ తిరిగి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## పాకీజా దీన స్థితికి చలించిన పవన్ కల్యాణ్.. నటికి తక్షణ సాయం.. ఎంతంటే?

**నమస్తే హైదరాబాద్ :** తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సినీ నటి వాసుకి (పాకీజా)కి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆపన్న హస్తం అందించారు. ఆమె దీన స్థితి తెలిసి చలించిన పవర్ స్టార్ రూ. 2 లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. మంగళవారం (జులై 01) మధ్యాహ్నం మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో ఈ మొత్తాన్ని శాసన మండలిలో ప్రభుత్వ విప్ పి. హరిప్రసాద్ , పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాకీజాకు ఈ ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ చేసిన సాయానికి పాకీజా కృతజ్ఞతలు తెలిపారు. చిన్నవాడైనా ఎదురుగా ఉంటే కాళ్లు మొక్కుతానంటూ భావోద్వేగానికి లోనయ్యారు. తన ఆర్థిక పరిస్థితి గురించి నిన్ననే పవన్ కళ్యాణ్ కార్యాలయానికి తెలియజేశాననీ, తక్షణం స్పందించి తగిన విధంగా ఆర్థిక సాయం అందించారని నటితెలిపారు. కాగా ఇటీవల వాసుకి ఓ వీడియోను విడుదల చేశారు. అందులో తాను దీనస్థితిలో ఉన్నట్లు చెబుతూ కన్నీళ్లు పెట్టుకున్నారు . "నేను హాస్య నటి పాకీజాను. ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంలకు నా నమస్కారాలు. నేను చాలా కష్టాల్లో ఉన్నాను. మూడేళ్లుగా సినిమా అవకాశాల్లేక ఇబ్బంది పడుతున్నాను. ఇండస్ట్రీలో అవకాశాలు లేకపోవడంతో నా సొంత ఊరుకు వచ్చేశాను. ఏదైనా సాయం చేస్తారేమోనని సీఎంను కలవడానికి నేను రెండుసార్లు విజయవాడ వచ్చాను. కానీ, కలవడం చాలా కష్టమైంది. ఆ తర్వాత డిప్యూటీ సీఎంను కలవాలని ప్రయత్నించినా కలవలేకపోయాను.

# సినిమా



## ఆ హీరోయిన్ అంటే నాకు వణుకు.

అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య ఇటీవలే పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించాడు. సమంతతో విడిపోయిన తర్వాత నాగ చైతన్య శోభితతో ప్రేమలో పడిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరు రీసెంట్ గా పెళ్లి పీటలెక్కారు. సామ్ తో విడిపోయిన తరువాత నాగ చైతన్య వరుస సినిమాలతో ఫుల్ బిజీగా మారిపోయాడు. అటు సామ్ ఏడాది పాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చి ఇప్పుడు వరుసగా సినిమాల్లో నటించడానికి రెడీ అవుతుంది. కాగా నాగ చైతన్య, శోభిత వివాహం డిసెంబర్ 4న అన్నపూర్ణ స్టూడియోస్ లో కొద్దిమంది కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య జరిగింది. ఇక చై సినిమాల విషయానికొస్తే ఇటీవలే తండేల్ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. చందు మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన తండేల్ సినిమా బ్లక్ బస్టర్ గా నిలిచింది.ఓ హీరోయిన్ అంటే తనకు వణుకు వస్తుందని తెలిపాడు నాగచైతన్య ఆమె ఎవరో తెలుసా.? నాగ చైతన్య మొన్నామధ్య రానా దగ్గుబాటి హోస్ట్ గా చేస్తున్న ఓ టాక్ షోకు గెస్ట్ గా హాజరయ్యాడు. ఈ షోలో రానా ఫ్యామిలీ మెంబర్స్ హాజరయ్యారు. ఈ టాక్ షోలో నాగ చైతన్య పలు సరదా ముచ్చట్లు పంచుకున్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ.. ఓ హీరోయిన్ అంటే తనకు వణుకు అని చెప్పాడు.. ఆ హీరోయిన్ ఎవరో కాదు. నేచురల్ బ్యూటీ సాయి పల్లవి.నేచురల్ బ్యూటీ సాయి పల్లవి టాలీవుడ్ లో లేడీ పవర్ స్టార్ గా పేరు తెచ్చుకుంది. తన నటనతో అందంతో ఈ అమ్మడు ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. కాగా నాగచైతన్య తో ఈ చిన్నది లవ్ స్టోరీ సినిమా చేసింది. ఇక రీసెంట్ గా తండేల్ సినిమాతో మరో హిట్ సొంతం చేసుకుంది. రానా షోలో చైతన్య మాట్లాడుతూ.. సాయి పల్లవితో నటించాలన్నా, డాన్స్ చేయాలన్నా తనకు వణుకు అని తెలిపాడు. అలాగే రానాతో మాట్లాడుతూ.. నువ్వు కూడా సాయి పల్లవితో సినిమా చేశావ్.. కానీ డాన్స్ చేయకుండా తప్పించుకున్నావ్ అని అన్నాడు చై. ఆ తర్వాత చైతన్య సాయి పల్లవికి ఫోన్ చేసి ఆటపట్టించారు. సెట్ లో దర్శకుడిని టార్చర్ చేస్తుంది అంటూ ఆమెను ఆటపట్టించారు రానా, నాగ చైతన్య.



# మీ వంటింట్లోని నల్ల బంగారం..



నల్ల మిరియాలు ఆహారానికి రుచిని మాత్రమే కాదు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇది కేవలం మసాలా దినుసు కాదు.. మన శరీరానికి అవసరమైన ఒక సహజ ఔషధం. ఇప్పుడు నల్ల మిరియాలతో కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి మనం వివరంగా తెలుసుకుందాం.అద్భుతమైన జీర్ణశక్తినల్ల మిరియాల్లో ఒక ప్రత్యేక గుణం ఉంది. ఇది మన శరీరంలో జీర్ణరసాలు ఎక్కువ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల మనం తిన్న ఆహారం తేలికగా జీర్ణం అవుతుంది. గ్యాస్, అజీర్తి, పొట్ట ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. ఆహారం శరీరానికి బాగా పడుతుంది.

పోషకాల శోషణకు తోడుఈ మిరియాల్లో పైపరైన్ అనే పదార్థం ఉంటుంది. ఇది మనం తినే ఇతర ఆహారాల్లోని పోషకాలను శరీరం సులభంగా పీల్చుకోవడానికి సాయపడుతుంది. ఉదాహరణకు పసుపులోని కర్కుమిన్ లాంటివి బాగా ఒంటబడతాయి. ఇది మన ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుంది.

బరువు తగ్గాలనుకునే వారికి బెస్ట్ ఆప్షన్శరీరంలోని కొవ్వును కరిగించే ప్రక్రియను నల్ల మిరియాలు వేగవంతం చేస్తాయి. జీవక్రియ చురుకుగా పని చేయడం వల్ల ఎక్కువ కేలరీలు ఖర్చవుతాయి. దీని వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక సహజ మార్గంగా ఉపయోగపడుతుంది.

వాపు నిరోధకాలునల్ల మిరియాలకు సహజంగానే యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో వచ్చే వాపును, నొప్పిని తగ్గించడంలో సాయపడతాయి. ఇది కీళ్ళు ఆరోగ్యంగా పని చేయడానికి దోహదపడుతుంది.

శ్వాస సమస్యలకు ఉపశమనంఇవి ముక్కులో చేరిన శ్లేష్మాన్ని సులభంగా బయటకు పంపడానికి సాయపడతాయి. జలుబు, దగ్గు వచ్చినప్పుడు శ్వాస మార్గాన్ని శుభ్రం చేసి ఉపశమనం కలిగిస్తాయి.

హానికర క్రిముల నుంచి రక్షణనల్ల మిరియాల్లో యాంటీబ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి మన శరీరాన్ని హానికర బ్యాక్టీరియా నుంచి కాపాడతాయి. ముఖ్యంగా జీర్ణ సంబంధిత ఇన్ఫెక్షన్లు రాకుండా అడ్డుకుంటాయి.

మెదడుకు నల్ల మిరియాలుఈ మసాలా దినుసులో ఉండే పైపరైన్ పదార్థం నరాల వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. మతిమరుపు రాకుండా చూడటం.. చురుకుదనం పెరగడం వంటి లాభాలు దీని వల్ల కలుగుతాయి. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా ఇది సాయపడుతుంది.

శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్స్నల్ల మిరియాల్లో శరీరానికి హాని చేసే ఫ్రీ రాడికల్స్ ను ఎదుర్కొనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. దీని వల్ల కణాలు దెబ్బతినకుండా రక్షించబడతాయి. అలాగే దీర్ఘకాలిక వ్యాధుల నుంచి కూడా రక్షణ లభిస్తుంది.

షుగర్ కి నల్ల మిరియాలుకొంతమంది పరిశోధకుల ప్రకారం నల్ల మిరియాలు శరీరం ఇన్సులిన్ కు బాగా స్పందించేలా చేస్తాయి. ఇది రక్తంలో షుగర్ లెవెల్స్ ను స్థిరంగా ఉంచడానికి సాయపడుతుంది. షుగర్ ఉన్నవారికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది.

మానసిక ప్రశాంతతనల్ల మిరియాలు శరీరంలో సెరోటోనిన్, డోపమైన్ వంటి ఆనందాన్ని కలిగించే హార్మోన్ల ఉత్పత్తిని పెంచుతాయి. దీని వల్ల మనసుపై మంచి ప్రభావం పడుతుంది. ఒత్తిడి తగ్గి మనసుకు ప్రశాంతత వస్తుంది.

## మార్కెట్‌కు ఈవీ కిక్.. త్వరలో విడుదలకానున్న బెస్ట్ టూ వీలర్స్ ఇవే



భారతదేశంలో అందుబాటులో ఉన్న ఉన్న ఈవీ స్కూటర్లు స్టైల్, కంఫర్ట్, మన్నిక, రేంజ్ విషయంలో ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నాయి. మీరు కూడా ఎలక్ట్రిక్ వాహనం తీసుకోవాలనుకుంటే ఇదే మంచి అవకాశం. అలాగే మరికొన్ని స్కూటర్లు కూడా ఈ ఏడాది చివరిలో, వచ్చే ఏడాది విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలో కొత్తగా మార్కెట్ లోకి రానున్న స్కూటర్ల వివరాలు, ధరను తెలుసుకుందాం.గోగోరో 2 సిరీస్

గోగోరో 2 సిరీస్ ఎలక్ట్రిక్ స్కూటర్ ను 2026 మార్చిలో విడుదల చేయనున్నారు. దీని ధర సుమారు రూ.1.50 లక్షల వరకూ ఉండవచ్చని భావిస్తున్నారు. సుమారు 170 కిలోమీటర్ రేంజ్ వస్తుంది. దీనిలోని లిథియం %-% అయాన్ బ్యాటరీని ఇంట్లో చార్జింగ్ చేసుకోనవసరం లేదు. స్వాపింగ్ స్టేషన్ కు వెళ్లి క్షణాల్లో మార్చుకోవచ్చు. సుమారు 122 కిలోల బరువుంటే ఈ స్కూటర్.. టెక్నాలజీని ఇష్టపడే వారికి బాగా నప్పుతుంది. ముఖ్యంగా నగరంలో ప్రయాణానికి అనువుగా ఉంటుంది.

సుజుకీ బర్గ్ మాన్ ఎలక్ట్రిక్ సుజుకీ నుంచి బర్గ్ మాన్ పేరుతో పెట్రోల్ వెర్షన్ వెహికల్ గతంలోనే విడుదలైంది. ఆ వెర్షన్ ను ఇప్పుడు ఎలక్ట్రిక్ విభాగంలో తీసుకువస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో ఈ స్కూటర్ విడుదలవుతుందని అంచనా. దీనిలో 4 కేడబ్ల్యూ బ్యాటరీ ఏర్పాటు చేశారు. సింగిల్ చార్జిపై సుమారు 90 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ ధర రూ.1.20 లక్షల వరకూ ఉండవచ్చు.

## పేరు మార్చుకుని మళ్లీ రాబోతున్న ఛాంపియన్స్ లీగ్ టీ20



క్రికెట్ అభిమానులకు అదిరిపోయే గుడ్ న్యూస్.. చాన్నాళ్ల క్రితం ఆగిపోయిన ఛాంపియన్స్ లీగ్ టీ20 టోర్నమెంట్.. ఇప్పుడు గ్లోబల్ స్థాయిలో వరల్డ్ క్లబ్ ఛాంపియన్‌షిప్ పేరుతో 2026 నుంచి తిరిగి ప్రారంభం కాబోతుంది. ప్రపంచంలోని టాప్ టీ20 లీగ్‌లలో ఛాంపియన్‌లుగా నిలిచిన జట్లను ఒకే చోట చేర్చి, అద్భుతమైన లీగ్ పోరును ప్రేక్షకులకు అందించడమే ఈ కొత్త టోర్నమెంట్ ముఖ్య లక్ష్యం. ఈ ప్రపంచ స్థాయి టోర్నమెంట్‌లో ఇండియన్ ప్రీమియర్ లీగ్(%ఖూా%), పాకిస్తాన్ సూపర్ లీగ్(%ూూా%), బిగ్ బాష్ లీగ్(%దీదీూ), ాూా%20, ది హండ్రెడ్ వంటి ప్రముఖ టీ20 లీగ్‌లలో విజేతలుగా నిలిచిన జట్లు పాల్గొంటాయి. అంటే, ఐపీఎల్ ట్రోఫీ గెలిచిన జట్టు, పీఎస్ఎల్ విజేత జట్టు%ో% ఇలా అన్ని ప్రధాన లీగ్‌ల ఛాంపియన్లు ఒకే వేదికపై తలపడతారు. ఇది క్రికెట్ ఫ్యాన్స్‌కు రెట్టింపు మజాను అందిస్తుందనడంలో సందేహం లేదు.ఈ కొత్త ఛాంపియన్‌షిప్ ఆలోచనకు అగ్రశ్రేణి క్రికెట్ బోర్డులు ఇప్పటికే తమ మద్దతు ప్రకటించాయి. ఇప్పటివరకు దేశీయంగా ఉన్న టాలెంటును గ్లోబల్ స్టేజి మీద ప్రదర్శించేందుకు ఇదో మంచి వేదిక అవుతుంది. ఈ విషయం మీద ఇప్పటికే బీసీసీఐ, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డ్, ఐసీసీ ఛైర్మెన్ జైషా దగ్గర ప్రస్తావించినట్లు సమాచారం. ఆయన కూడా సానుకూలంగానే స్పందించారని తెలుస్తోంది.ఇంకో ఆసక్తికర విషయం ఏంటంటే.. ఇంగ్లండ్ తరపున ది బ్లాస్ట్ టోర్నమెంట్ ఛాంపియన్ బదులు, ది హండ్రెడ్ టోర్నమెంట్ విజేతను పంపాలని ఈసీబీ తన అభిప్రాయాన్ని వెల్లడించింది. అంతకుముందు ఛాంపియన్స్ లీగ్ సమయంలో టీ20 బ్లాస్ట్ టైటిల్ విన్నర్ జట్టునే పంపేవారు. అయితే ఇప్పుడు ఆ జట్లను కాకుండా హండ్రెడ్ లీగ్ టైటిల్ విన్నర్ ను పంపనున్నట్లు తెలుస్తోంది. ఇక ఐపీఎల్ 2025లో ఆర్సీబీ జట్టు మొదటిసారిగా ఛాంపియన్స్ గా అవతరించిన విషయం తెలిసిందే.మొదట 2009లో ప్రారంభమైన చాంపియన్స్ లీగ్ కంటిన్యూగా 2014 వరకు నడిచింది. అయితే 2015లో టీవీ రేటింగ్స్ తక్కువగా ఉండటం, స్పాన్సర్ షిప్ స్ట్రగుల్స్ కారణంగా ఈ లీగ్ ను క్యాన్సిల్ చేశారు. ఇక ఈ లీగ్ లో ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ రెండు టైటిళ్లతో అత్యంత సక్సెస్ ఫుల్ జట్లుగా కూడా నిలిచాయి.రాబోయే వరల్డ్ క్లబ్ ఛాంపియన్‌షిప్ ఫార్మాట్, అంతకుముందు జరిగిన ఛాంపియన్స్ లీగ్ టీ20ని పోలి ఉండే అవకాశం ఉంది. వివిధ దేశాల నుండి టాప్ దేశీయ టీ20 జట్లను ఒకచోట చేర్చింది. ఇప్పుడు కొత్తగా వచ్చే వరల్డ్ క్లబ్ ఛాంపియన్‌షిప్ కూడా అదే పద్ధతిలో ఉంటుంది. ప్రపంచంలోని బెస్ట్ లీగ్‌ల ఛాంపియన్ జట్లు ఒకరితో ఒకరు తలపడటం వల్ల పోటీ మరింత హోరాహోరీగా ఉంటుందని అంచనా.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..